గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 08-12-2020**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2020-12-08 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2020-12-09 | 2020-12-10 | 2020-12-11 | 2020-12-12 | 2020-12-13 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 14.0 | 4.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 27.3 | 28.2 | 29.7 | 29.0 | 29.0 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 20.7 | 19.4 | 19.4 | 20.1 | 20.4 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 96 | 96 | 93 | 90 | 89 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 83 | 75 | 58 | 53 | 52 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 12.3 | 15.4 | 15.1 | 14.7 | 14.2 |
| గాలి దిశ (డిగ్రీ) | 77 | 70 | 68 | 71 | 71 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 5 | 1 | 3 | 2 |

## వాతావరణ సూచనలు :

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై ఉండి తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 27-29 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రతలు 19-21 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుత వాతావరణం వరిలో అగ్గి తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ట్రైసైక్లాజోల్ @ 0.6 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

పొడి వాతావరణం వున్న పరిస్థితులలో విత్తుటకు తగినంత తేమ ఉన్నపుడు డిసెంబరు మొదటి పక్షంలో వేరుశనగ విత్తుకోవాలి

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం రబీ వేరుశనగ విత్తుతున్న రైతులు ధరణి, నారాయణ, కె-6, కె-7 మరియు కె-8 బోల్డ్, కదిరి అమరావతి, భీమ్ వంటి రకాలను ఎన్నుకొని మొవ్వు కుళ్ళు ఆశించకుండా తప్పనిసరిగా ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్ @ 2 మి.లీ. + 4 మి.లీ. నీరు కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసి, అరగంట నీడలో ఆరబెట్టి, తరువాత విత్తనానికి టెబుకొనజోల్ 1 గ్రా. (లేదా) మాంకొజెబ్ 3 గ్రా. కిలో విత్తనానికి చొప్పున కలిపి విత్తన శుద్ధి చేసి, ఎకరాకు 70-80 కిలోల విత్తనాన్ని చదరపు మీటరుకు 44 మొక్కలు ఉండేలా చూసి విత్తుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం వరిలో జింకు ధాతు లోపం కనిపించే అవకాశం వుంది. నివారణకు 2 గ్రా. జింకు సల్ఫేట్ మరియు 10 గ్రా. యూరియా/లీటరు నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుతం బాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా పై పాటుగా వేయు నత్రజని ఎరువును తాత్కాలికంగా నిలిపి పొలంలో నీరు ఎక్కువ రోజులు నిలువ ఉండకుండా మురుగు నీటి కాలువల ద్వారా వెలుపలకు పంపాలి. • ప్రధాన వరి పొలాల్లో నీరు వెలుపలకి పంపిన తరువాత పొడి వాతావరణం వున్న రోజున ఎకరాకు 20 కిలోల యూరియ, 10 కిలోల పోటాష్ చొ.న వెదజల్లుకోవాలి. |
| బ్లాక్ గ్రామ్ | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు మినుము మరియు పెసరలో ఆకుమచ్చ మరియు బూడిద తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా మాంకోజెబ్ 2.5 గ్రా. (లేక) క్లోరోథలోనిల్ 2 గ్రా. (లేక) కార్బండిజెం 1 గ్రా. (లేక) థయోఫినేట్ మిథైల్ 1 గ్రా./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| కంది | • ప్రస్తుతం కందిలో శనగ పచ్చ పురుగు ఆశించే అవకాశం వుంది. పురుగు లేత దశలో వున్నప్పుడు క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీ. (లేదా) అసిఫేట్ 1.5 గ్రా. లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. పురుగు రెండో దశలో వుంటే వీటితో పాటు నువాన్ 0.5 మి.లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. పురుగు ఉధృతి అధికంగా వుంటే లార్విన్ 1.5 గ్రా./ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| పశుగ్రాసం మేజ్ | • ప్రస్తుత వాతావరణంలో గడ్డి మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించే అవకాశం వుంది. నివారణగా ఎమమెక్టిన్ బెంజోయేట్ 5 ఎస్.బి. 0.4 మి.లీ./లీ. నీటికి (లేక) క్రోరాంత్రినిలిపోల్ 0.4 మి.లీ./లీ. నీటికి చొ.న. సుడులు (లేదా) మొవ్వ లోపలి ఆకులు తడిచేల పిచికారి చేయాలి. |
| టమోటా | • ప్రస్తుత వాతావరణం టమాటో పంటలో ముందుగా ఆశించు ఆకు మాడు తెగులుకు అనుకూలం. నివారణగా మాంకోజెబ్ (లేదా) క్లోరోథలోనిల్ 2 గ్రా. (లేదా) ప్రోపికొనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి చొ.న 15 రోజుల వ్యవధిలో రెండు లేక మూడు సార్లు పిచికారి చేసుకోవాలి. |

**ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:**

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మిరప | • ప్రస్తుతం కురిసిన వర్షాలకు మిరప నారు మడులల్లో నారు కుళ్ళు తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్ లీటరు నీటితో కలిపి లేదా 1 శాతం బోర్డో మిశ్రమంతో కలిపి పిచికారి చేయాలి. • ప్రస్తుతం మిరపలో వేరు కుళ్ళు తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్ లీటరు నీటితో కలిపి పిచికారి చేసుకొని, పేడ ఎరువులతో కలిపిన ట్రైకోడర్మ విరిడి ని చల్లుకోవాలి. |
| వంకాయలు | • వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాయతొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం ఉంది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| మామిడి | • గత వారం కురిసిన వర్షాలకు అనేక చోట్ల మామిడి పంటలో పోషక లోపము కనబడే అవకాశం వుంది. నివారణగా రైతులు ఎరువులు వేసుకుని సూక్ష్మ పోషక లోప నివారణగా లీటరు నీటికి 5 గ్రా. జింకు సల్ఫేట్ + 2.5 గ్రా. ఫెర్రస్ సల్ఫేట్ + 2 గ్రా. బోరాక్స్ + 2 గ్రా. కాల్షియమ్ సల్ఫేట్ + 3 గ్రా. మెగ్నీషియం సల్ఫేట్ కలిపి పిచికారి చేసుకోవాలి. |